# సంప్రదాయ పాలన.. సాహిత్య పోషణ

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర



## దేవరకొండ నాయకులు

- స్వతంత్ర వెలమ రాజ్య స్థాపకుడు సింగమ నాయకుడు. అతని కుమారులు
- అనపోతా నాయకుడు
- మాదా నాయకుడు
- అనపోతా నాయకుడు రాజ్యాన్ని రెండు భాగాలుగా విభజించి రాచకొండకు తను అధిపతిగా, దేవరకొండకు సోదరుడు మాదా నాయకుడి రాజుగా ప్రకటించాడు.

**మాదానాయకుడు**

- దేవరకొండ వెలమరాజ్య స్థాపకుడు
- ఇతను తన రాజ్యాన్ని శ్రీశైలం దేవాలయానికి ఉత్తర ద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రానికి ద్వార మండపాన్ని నిర్మించి శాసనాన్ని జారీ చేశారు.
- దేవరకొండకు సమీపంలో మాధవపురం నిర్మించాడు.

**పెద వేదగిరి నాయకుడు**

- ఇతను మాదా నాయకుడి కుమారుడు
- ఇతని ఆస్థాన కవి– శాకల్య అయ్యలార్యుడు
- భాస్కర రామాయణం రచించిన నలుగురు రచయితల్లో శాకల్య అయ్యలార్యుడు ఒకడు
- ఇతడు రెడ్డి రాజ్యంపై దాడి చేసి పెదకోమటి వేమారెడ్డి సోదరుడైన మాచారెడ్డిని వధించాడు.
- తదుపరి ప్రతీకారంగా పెదకోమటి వేమారెడ్డి దేవరకొండపై దాడి చేసి పెద వేదగిరి నాయకుడిని వధించాడు.
- దేవరకొండ వెలమరాజుల్లో లింగమనేడు చివరివాడు.
- తెలంగాణలోని బాలకొండ దుర్గాధిపతి జలాల్ ఖాన్ బుఖారి, కొంతమంది హిందూ సామంతులతో కలిసి తిరుగుబాటు చేయగా, మహమ్మద్ గవాన్ దేవరకొండ పాలకుడైన రేచర్ల లింగమనేడు సాయంతో జలాల్‌ఖాన్ బుఖారి తిరుగుబాటు అణచివేశాడు.

## రాజకీయ పరిస్థితులు

- కాకతీయ అనంతర యుగమైన పద్మనాయక యుగం చాలా వరకు కాకతీయ యుగానికి అనుబంధంగా కొనసాగింది.
- కాకతీయ పతనానంతరం ఆంధ్రదేశ పశ్చిమోత్తర భాగం బహమనీ రాజ్యంలో, రాయలసీమలోని అత్యధిక భాగం విజయనగర సామ్రాజ్యంలో కలవగా, వరంగల్‌లో ముసునూరి నాయకులు, రాచకొండ, దేవరకొండలో రేచర్ల వెలమలు తీరాంధ్రలో రెడ్డి రాజులు స్వతంత్ర రాజ్యాలను స్థాపించారు. ఈ కాలంలో సంప్రదాయ పాలన విధానం కొనసాగింది.

**ఆ యుగంలో రాజుల కర్తవ్యం**

- వైదిక ధర్మాన్ని పరిరక్షించడం
- వర్ణవ్యవస్థ పరిరక్షణ
- దానధర్మాలు చేయడం
- వ్రతాలను నిర్వహించడం
- ప్రభుత్వ యంత్రాగంలో యువరాజుకు ప్రత్యేక స్థానం ఉండేది.
- పాలనలో రాజుకు సహాయ పడేవారు ప్రధాని, సేనాపతి, పురోహితుడు.
- రాజ్యాన్ని కింది విధంగా విభజించారు.

రాజ్యం –రాజు
సీమలు – కుమార మాత్యుడు
నాయంకరాలు – నాయంకరులు
గ్రామం – వన్నిద్దరాయగాండ్రు

**సీమ:** రాజ్యంలో ముఖ్యపాలన విభాగం సీమ.

- సీమకు ముఖ్యకేంద్రం దుర్గం. ప్రతిసీమ కొన్ని నాయంకరాలుగా విభజించబడింది.
- సీమకు ప్రతినిధి – కుమార మాత్యుడు/ యువరాజు

**గ్రామం**

- పాలనకు పునాది గ్రామం.
- గ్రామవ్యవహారాలను నిర్వహించేది వన్నిద్ద రాయగాండ్రు.
- వన్నిద్ద రాయగాండ్రు సంఖ్య 12. వీరిలో ముఖ్యులు రెడ్డి, కరణం, తలారి, అరెకుడు, గ్రామ కాపలాదారుడు.
- **న్యాయపాలన:** న్యాయ నిర్వహణకు ధర్మాసనాలు ఉండేవి.
- దివ్య పరీక్షలు అమల్లో ఉండేవి
- ఉరిశిక్షకు అర్హుడైన బ్రాహ్మణుడిని గ్రామం నుంచి బహిష్కరించేవారు.

**సైన్యవ్యవస్థ**

- రాజ్యాల మధ్య పరస్పర యుద్ధాలు అనేది ఈ యుగం నాటి రాజకీయాల ప్రధాన లక్షణం. ఫలితంగా సైన్య పోషణకు అధిక ఖర్చు అయ్యేది.

**సైన్యంలో ప్రధాన అంగాలు**

- కాల్బలం
- అశ్విక బలం.
- ఈ యుగంలో యుద్ధ నిర్వహణలో పైశాచిక క్రూరత్వం ప్రదర్శించబడేది.
- శత్రు సైన్యాలు ప్రయాణించే మార్గాల్లో బావులు, చెరువుల్లో, విషం కలపడం వంటి దుర్మార్గ ఆచారాలను మడికి సింగన తన సకల నీతి సమ్మతంలో వర్ణించాడు.
- యుద్ధంలో ఓడినవారి బొమ్మలను డాకాలి అందెలో గాని, తమ్మ గడపలోగాని అమర్చి అవమానపరిచేవారు.

## ఆర్థిక పరిస్థితులు

- ప్రధాన వృత్తి వ్యవసాయం
- ఈ యుగంలో శూద్రులతోపాటు బ్రాహ్మణులు సైతం వ్యవసాయం చేయటం వల్ల వ్యవసాయం గౌరవప్రదమైన వృత్తిగా మారింది.

**ఉదా:** పోతన, శ్రీనాథుడు

- రేచర్ల పద్మనాయకులు నిర్మించిన తటాకాలు:
- అనవోతు సముద్రం
- రాయసముద్రం
- నాగ సముద్రం
- ఈ యుగంలో మెట్టప్రాంతాలు తరచుగా కరువుకు గురయ్యేవి. అందుకే శ్రీనాథుడు తన చాటు కృతుల్లో పరమేశా! గంగ విడువు పార్వతి చాలున్ అని పేర్కొన్నాడు

**ప్రధాన పంటలు**

- వరి, జొన్న, సజ్జ, నువ్వులు
- చెరకు, ద్రాక్ష, అరటి
- కొబ్బరి, ఆకు తోటలు

**వరి రకాలు:** కలమశాలి, సిరాముఖ, పతాంగ, హయన

- ప్రధాన ఆహార ధాన్యం జొన్నలు, ప్రధాన వాణిజ్య పంట– ద్రాక్ష
- ధనికుల ఆహార ధాన్యం వరి
- ప్రజలపై పన్నుల భారం ఎక్కువ. ప్రధాన ఆదాయ వనరు – భూమిశిస్తు
- భూమిశిస్తు 1/6వంతు ఉండేదని విలాసతామ్ర శాసనం తెలుపుతుంది.
- దేవ బ్రాహ్మణ మాన్యాలపై పన్ను మినహాయింపు ఉండేది.
- రాచ భూములను కౌలుకు ఇచ్చేవారు. కౌలును ధన రూపంలో చెల్లించేవారు.
- దశబంధ మాన్యాలను పొందినవారు నీటి వనరుల మరమ్మతులకు గాను పంటలో 1/10వ వంతు శిస్తుగా చెల్లించేవారు.
- వాణిజ్య సుంకాలు, వృత్తి ఇనాంలు ఉండేవి.

**వాణిజ్యం**

- ఈ యుగంలో దేశీ, విదేశీ వాణిజ్యం రెండూ కొనసాగేవి. దేశీ, విదేశీ వాణిజ్యాన్ని వైశ్య, తెలిక, బలిజ కులాలు నిర్వహించేవి.

**దేశీయ వాణిజ్యానికి ముఖ్య కేంద్రాలు:**

- రాజధాని, దుర్గాలు, పుణ్య క్షేత్రాలు, సంతలు, జాతరలు, వసంతోత్సవాలు
- విదేశీ వాణిజ్యానికి ప్రధాన కేంద్రం మోటుపల్లి.
- ఈ యుగంలో మోటుపల్లి రేవు కోసం రెడ్డి, విజయనగర రాజుల మధ్య తీవ్ర ఘర్షణలు జరిగేవి.
- తూర్పు తీరాన ఉన్న మోటుపల్లి రేవు మొదట నెల్లూరు తెలుగుచోడుల ఆధీనంలో ఉండేది. తర్వాత కాకతీయ గణపతి దేవుడు నెల్లూరు చోడరాజైన మనుమసిద్ధికి సాయం చేసి ప్రతిఫలంగా మోటుపల్లి రేవును పొందాడు.
- విదేశీ వర్తకులకు అభయ హస్తం ఇస్తూ మోటుపల్లి అభయ శాసనం వేయించాడు. తర్వాత అనవోతారెడ్డి, 1416లో మొదటి దేవరాయలు ఆధీనంలోకి వెళ్లింది. విజయనగర రాజ్యపతనానంతరం మోటుపల్లి ఆంగ్లేయుల వశమై మద్రాసు ప్రెసిడెన్సీలో కలిసింది.
- శ్రీనాథుడి హరవిలాసం ప్రకారం పద్మనాయక యుగంలో జాఫ్నా, సింహళం, సుమత్రా, మలయా, ఇండో చైనా, ఆర్మజ్ దేశాలతో వ్యాపారం విరివిగా జరిగేది.

**ప్రధాన దిగుమతులు**

చీనాంబరాలు
చందనాగూరు
కర్పూర హిమాంబు
విలాస వస్తువులు

ముఖ్య ఎగుమతులు: వస్త్రాలు, ఉక్కు కత్తులు
ముఖ్య పరిశ్రమలు:
వస్త్ర పరిశ్రమ
లోహ పరిశ్రమ
కాగితం పరిశ్రమ
నాటి పరిశ్రమల్లో అగ్రస్థానం – వస్త్ర పరిశ్రమ

- ప్రతి ఇంటిలో స్త్రీలు రాట్నం వడికేవారు. వస్త్ర పరిశ్రమకు అనుబంధ పరిశ్రమగా రంగుల పరిశ్రమ కూడా అభివృద్ధి చెందింది.
- కొరవి గోపరాజు సింహాసన ద్వాత్రింశికలో 'నాటి యుగంలో అధిక సంఖ్యలో ప్రజలు నేత పరిశ్రమలపై ఆధారపడేవారని, వారు నేసే వస్త్రాలను సింహళంకు ఎగుమతి చేసేవారని, పలు రకాల పట్టు బట్టలు తయారు చేసేవారని పేర్కొన్నారు.
- ఈ కాలంలో పంచాణం వారు పంచ లోహాలతో లోహవస్తువులను తయారు చేసేవారు.
- నాడు నిర్మల్‌లో తయారయ్యే ఉక్కు కత్తులు దేశ విదేశాల్లో ప్రసిద్ధి గాంచినవి.
- మధ్యయుగంలో కాగితం గురించి పేర్కొన్నది శ్రీనాథుడు.

**మత పరిస్థితులు**

- ఈ యుగంలో శైవ, వైష్ణవ మతాలు బాగా ప్రాచుర్యం పొందాయి.
- తొలి ముసునూరి వెలమరాజులు ఆదరించిన మతం శైవం
- చివరి వెలమరాజులు ఆదరించిన మతం వైష్ణవం
- సామాజిక మత కార్యక్రమాలకు ముఖ్య కేంద్రం ఆలయాలు
- ముఖ్య పుణ్యక్షేత్రాలు శ్రీశైలం, త్రిపురాంతకం.
- పెద్ద ఆలయాలకు అనుబంధంగా మఠాలు ఉండేవి.

## సామాజిక పరిస్థితులు

- కులవ్యవస్థ ప్రధాన సామాజిక స్వరూపంగా కొనసాగినది.
- సమాజంలో బ్రాహ్మణులు గౌరవ ప్రతిష్టలు కొనసాగాయి.
- బ్రాహ్మణులు వ్యవసాయాన్ని వృత్తిగా స్వీకరించారు.
- క్షత్రియులు ప్రాధాన్యం కోల్పోయారు.
- వైశ్యులు వర్తక వాణిజ్యాల్లో రాణించారు.
- శూద్రుల్లో రెడ్డి, వెలమ, కమ్మ కులాలు పాలక వర్గాలయ్యాయి.
- సమాజంలో ముఖ్య వినోదాలు: వసంతోత్సవం, గుర్రపుస్వారీ, విద్యాగోష్ఠి, వేట

**ముఖ్య కళలు**

ఇంద్రజాలం
మహేంద్రజాలం
జూదాలు నాటకాలు అష్టావధానాలు
నాట్యం

- నాటి సమాజంలో కింది అంశాలు చోటు చేసుకున్నాయి.
- సతీసహగమనం

దేవదాసీ విధానం
వేశ్య వృత్తి
వర విక్రయం, అరణం
శకునాలపై నమ్మకం ఎక్కువ
జూదం సర్వసాధారణం
పేరంటాలు, శక్తి దేవతలను పూజించేవారు
తాంబూలం వేయడం గౌరవ సూచికం
వేశ్యలకు గౌరవ స్థానం
పరుసవేదిపై నమ్మకం
ప్రజల్లో ధనార్జన శక్తి ఎక్కువ
పత్రాలపై వడ్డీకిచ్చే ఆచారం ప్రబలింది
సహాయ నిరాకరణ ఎక్కువైంది
ప్రజల్లో నైతిక విలువలు క్షీణించాయి
రాజభాష సంస్కృతం

- ఈ యుగంలో సంస్కృతంతోపాటు తెలుగు భాష కూడా వర్ధిల్లింది.

**సంస్కృత రచనలు**

- ఈ యుగంలోని రాజులు సంస్కృత కవులై అనేక గ్రంథాలను రచించారు.
- రసార్ణవ సుధాకరం – అలంకార శాస్త్రం
- సంగీత సుధాకరం – సంగీత శాస్త్ర గ్రంథం
- రత్నపాంచాలిక – నాటకం
- సారంగధరుని సంగీత రత్నాకరంపై వ్యాఖ్యానమే సంగీత సుధాకరం.
- మాదానాయకుడు రామాయణానికి రాఘవీయం అనే వ్యాఖ్యానం రచించాడు.
- రత్నపాంచాలికకు మరోపేరు కువలయావళి. దీన్ని రాచకొండ ప్రసన్నగోపాల దేవుని వసంత యాత్ర ఉత్సవం సందర్భంగా ప్రదర్శించేవారు.
- 2వ సింగభూపాలుడి ఆస్థాన కవి విశ్వేశ్వరుడు చమత్కార చంద్రిక రచించాడు.
- బొమ్మకంటి అప్పయార్యుడు అమరకోశంనకు వ్యాఖ్యానం రచించాడు.
- శాకల్య మల్లుభట్టు 3వ సింగమ నాయకుడి ఆస్థానకవి.
- ఇతను నిరోష్ఠ్య రామాయణం, ఉదార రాఘవ కావ్యం, అవ్యయ సంగ్రహ నిఘంటువు

**తెలుగు రచనలు**

వీరభద్ర విజయం భోగినీ దండకం
మహాభాగవతం
నారాయణ శతకం

**శ్రీనాథుడి రచనలు**

మరుత్తరాట్ట చరిత్ర
శాలివాహన సప్తశతి
పండితారాధ్య చరిత్ర
శృంగారనైషధం హరవిలాసం
భీమేశ్వర పురాణం కాశీఖండం
శివరాత్రి మహోత్సవం
పల్నాటి వీర చరిత్ర
ధనుంజయ విజయం

**దగ్గుపల్లె దుగ్గన రచనలు:** నాచికేతోపాఖ్యానం, కాంచీ మహత్మ్యం.

**గౌరన రచనలు:** నవనాథ చరిత్ర, హరిశ్చంద్రోపాఖ్యానం, లక్షణ దీపిక.

**మడికి సింగన రచనలు:** పద్మపురాణం, సకలనీతి సమ్మతం, వాశిష్ట రామాయణం, భాగవత దశమ స్కందం.

- తెలుగులో మొదటి రామాయణం ద్విపద ప్రక్రియలో వెలువడిన తొలి రామాయణం రంగనాథ రామాయణం. దీన్ని గోన బుద్ధారెడ్డి రచించారు.
- తెలుగులో మొదటి చంపూ రామాయణం భాస్కర రామాయణం. దీన్ని నలుగురు రచయితలు మల్లికార్జున భట్టు, కుమార రుద్రదేవుడు, హుళక్కి భాస్కరుడు, శాకల్య అయ్యలార్యుడు.
- మొల్ల రామాయణం రచయిత ఆత్కూరి మొల్ల
- ఉత్తర రామాయణం – కంకంటి పాపిరాజు
- అచ్చతెనుగు రామాయణం – కూసుమంచి తిమ్మకవి

జీవీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో

విద్య, ఉద్యోగ సమాచారం

### మేనేజ్‌మెంట్ ట్రెయినీలు..

**ముంబైలోని రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ (ఆర్ఎఫ్‌సీఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 158
- **పోస్టులు:** మేనేజ్‌మెంట్ ట్రెయినీ
- **విభాగాలు:** కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్, హెచ్ఆర్, అడ్మినిస్ట్రేషన్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 1
- **వెబ్‌సైట్:** https://www.rcfltd.com

### ఎన్‌పీసీఐఎల్ లో...

**న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 58
- **పోస్టులు:** గ్రేడ్–1 అసిస్టెంట్
- **విభాగాలు:** హెచ్ఆర్, ఎఫ్ అండ్ ఏ, సీ అండ్ ఎంఎం
- **అర్హతలు:** కనీసం 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 25
- **వెబ్‌సైట్:** https://npcilcareers.co.in

### ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో...

**హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- **కోర్సులు:** బీఎఫ్ఏ (పెయింటింగ్, స్కల్ప్చర్, అప్లయిడ్ ఆర్ట్ అండ్ విజువల్ కమ్యూనికేషన్, యానిమేషన్ అండ్ వీఎఫ్ఎక్స్, ఫొటోగ్రఫీ అండ్ విజువల్ కమ్యూనికేషన్), బీ.డిజైన్ (ఇంటీరియర్)
- **అర్హతలు:** ఇంటర్ ఉత్తీర్ణత
- **ఎంపిక:** ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 10
- **వెబ్‌సైట్:** www.jnafauadmissions.com

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ: పీఐఈ, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూర్ కోడ్‌ను స్కాన్ చేయండి

# రాజ్యాంగ లక్ష్యాల్లో ఒకటైన ఆర్థిక న్యాయం ఎందులో పొందుపరిచారు?

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ




**1. రాజ్యాంగంలోని ఏ భాగం దేశాన్ని సంక్షేమ రాజ్యంగా ప్రకటిస్తుంది.**
1) రాజ్య విధానాలకు సంబంధించిన ఆదేశ సూత్రాలు
2) ప్రాథమిక హక్కులు
3) ప్రవేశిక 4) 17వ షెడ్యూల్

**2. కింది ప్రకటనలను గమనించండి?**
ఎ) భారత రాజ్యాంగం తన మౌలిక నిర్మాణాన్ని సమాఖ్య విధానం, లౌకిక విధానం, ప్రాథమిక హక్కులు, ప్రజాస్వామ్యం ద్వారా నిర్వచిస్తుంది
బి) పౌరహక్కులను రక్షించడానికి రాజ్యాంగంలో పేర్కొన్న ఆదర్శాలను కాపాడటానికి రాజ్యాంగాన్ని సమీక్షించే వెసులుబాటును భారత రాజ్యాంగం కల్పించింది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైవేవీకాదు

**3. గాంధీయిజం, మార్క్సిజం మధ్య ఒక అంగీకృత విధానం ఏమిటి?**
1) సమసమాజ స్థాపనే అంతిమ లక్ష్యం
2) వర్గ పోరాటం
3) ప్రైవేట్ ఆస్తుల రద్దు
4) ఆర్థిక నియతవాదం

**4. కింది నిర్వచనాల్లో రాజ్యాంగబద్ధ ప్రభుత్వానికి సంబంధించి సరైన నిర్వచనం ఏది?**
1) చట్టసభ ఏర్పాటు చేసే ప్రభుత్వం
2) ప్రజాకర్షక ప్రభుత్వం
3) అనేక పార్టీలతో కలిసి ఏర్పడిన ప్రభుత్వం
4) పరిమిత ప్రభుత్వం

**5. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు కాకుండా కింది వాటిలోని ఏ విభాగాలు సార్వత్రిక మానవ హక్కుల ప్రకటనను ప్రతిబింబిస్తాయి.**
ఎ) ప్రవేశిక
బి) ఆదేశిక సూత్రాలు
సి) ప్రాథమిక విధులు
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ, బి 2) బి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**6. కింది వర్గాల్లో ఎవరికి భారత ప్రభుత్వం ఉచిత న్యాయసేవలను అందిస్తుంది?**
ఎ) సంవత్సరానికి ఒక లక్ష కంటే తక్కువ ఆదాయం గల పౌరులు
బి) సంవత్సరానికి రెండు లక్షల కంటే తక్కువ ఆదాయం గల ట్రాన్స్‌జెండర్లు
సి) సంవత్సరానికి మూడు లక్షలలోపు ఆదాయంగల ఇతర వెనుకబడిన కులాల (ఓబీసీ) వారికి
డి) సీనియర్ సిటిజన్లందరికీ
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ, బి 2) సి, డి
3) బి, సి 4) ఎ, డి

**7. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో భూసంస్కరణలకు సంబంధించి కింది ప్రకటనల్లో సరైన దాన్ని గుర్తించండి?**
1) భూ గరిష్ఠ పరిమితి చట్టాలు కుటుంబ భూమికి సంబంధించినవే తప్ప వ్యక్తిగత భూమికి సంబంధించినవి కావు
2) భూమిలేని వారందరికీ భూములను కేటాయించడమే భూ సంస్కరణల ప్రధాన లక్ష్యం
3) భూ సంస్కరణల వల్ల వాణిజ్య పంటలు ప్రధాన పంటలుగా మారాయి
4) భూ గరిష్ఠ పరిమితి చట్టం నుంచి ఎవరికి ఎటువంటి మినహాయింపు లేదు

**8. కింది జతలను పరిశీలించండి?**

| ఉద్యమసంస్థ | నాయకుడు |
| --- | --- |
| ఎ) అఖిల భారత అంటరానితనం సంస్థ | 1) మహాత్మా జ్యోతిబా పూలే |
| బి) అఖిల భారత కిసాన్ సభ | 2) స్వామి దయానంద సరస్వతి |
| సి) ఆత్మగౌరవ ఉద్యమం | 3) ఇ.వి. రామస్వామి నాయకర్ |

సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ 2) ఎ, బి 3) బి, సి 4) సి

**9. భారతదేశంలో ఒక ప్రకటిత సంవత్సరంలో పేదరికం కొన్ని రాష్ట్రాల్లో కంటే మరికొన్ని రాష్ట్రాల్లో ఎక్కువగా ఉండటానికి కారణం?**
1) పేదరికం సరళి ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి మారుతుండటం
2) ధరల సరళి ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి మారుతుండటం
3) స్థూల రాష్ట్ర ఉత్పత్తి ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి మారుతుండటం
4) ప్రభుత్వం పంపిణీ వ్యవస్థ ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి మారుతుండటం

**10. భారత రాజ్యాంగంలోని ఏ నిబంధన తనకు నచ్చిన వ్యక్తిని వివాహం చేసుకునే హక్కును కల్పిస్తుంది**
1) నిబంధన 19 2) నిబంధన 21
3) నిబంధన 25 4) నిబంధన 29

**11. ఆహార భద్రత చట్టం 2013 కింద రూపొందించిన నిబంధనలకు సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి?**
ఎ) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు (బీపీఎల్) మాత్రమే సబ్సిడీ కింద ఆహార ధాన్యాలను పొందడానికి అర్హులు
బి) కుటుంబంలో 18 సం.లు లేదా ఎక్కువ వయసు నుంచి కుటుంబానికి నేతృత్వం వహించే మహిళ మాత్రమే రేషన్ కార్డు పొందడానికి అర్హురాలు
సి) గర్భిణులు ఆరు నెలలపాటు పాలిచ్చే తల్లులు రోజుకు 1600 క్యాలరీల శక్తినిచ్చే రేషన్ ఇంటికి తీసుకెళ్లేందుకు అర్హులు
సరైన సమాధానాన్ని గుర్తించండి.
1) ఎ, బి 2) బి 3) ఎ, సి 4) సి

**12. అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్వహించిన 138, 182 సదస్సులు దేనికి సంబంధించినవి?**
1) బాల కార్మిక వ్యవస్థ
2) ప్రపంచ పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ కార్యకలాపాలను మార్చుకోవడం
3) ఆహార ధరలు, ఆహార భద్రతను నియంత్రించడం
4) పని ప్రదేశాల్లో లింగ వివక్ష లేకుండా చూడటం

**13. కింది వాటిలో రూల్ ఆఫ్ లాకు సంబంధించి ముఖ్య లక్షణమేది?**
ఎ) అధికారులకు పరిమితులు
బి) చట్టం ముందు అందరూ సమానులే
సి) ప్రభుత్వానికి ప్రజలకు బాధ్యత వహించడం
డి) స్వేచ్ఛ, పౌరహక్కులు
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ, సి 2) బి, డి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

**14. ప్రధానమంత్రి కౌసల్ వికాస యోజనకు సంబంధించి కింది వాటిని పరిశీలించండి?**
ఎ) కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖకు సంబంధించిన అతి ముఖ్య కార్యక్రమం
బి) సాఫ్ట్ స్కిల్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఫైనాన్షియల్, డిజిటల్ అక్షరాస్యత
సి) దేశంలోని అసంఘటిత శ్రామికశక్తిని జాతీయ నైపుణ్య అర్హత చట్టం (ఫ్రేమ్‌వర్క్) పరిధిలోకి తేవడం
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ, సి 2) బి
3) బి, సి 4) ఎ, బి, సి

**15. ప్రధానమంత్రి ముద్రా యోజన ప్రధాన లక్ష్యం?**
1) చిన్న ఔత్సాహిక వ్యాపారవేత్తలను సంప్రదాయ ఆర్థిక వ్యవస్థలోకి తీసుకొని రావడం
2) కొన్ని ప్రత్యేక పంటలను పండించే నిరుపేద రైతులకు రుణ సదుపాయం కల్పించడం
3) దిక్కులేని వారికి, ముసలివారికి పింఛను ఇవ్వడం
4) నైపుణ్య అభివృద్ధి, ఉపాధి కల్పనలో పాలు పంచుకున్న స్వచ్ఛంద సంస్థలకు నిధులు సమకూర్చడం

**16. 'అటల్ పెన్షన్ యోజన'కు సంబంధించి కింది వాటిలో ఏది/ ఏవి సరైనవి?**
ఎ) కనీస పింఛను హామీ పథకాన్ని ప్రధానంగా అసంఘటిత రంగానికి చెందిన కార్మికులే లక్ష్యంగా రూపొందించారు
బి) కుటుంబంలో కేవలం ఒక సభ్యుడికి మాత్రమే ఈ పథకంలో చేరే అవకాశముంటుంది
సి) లబ్ధిదారులు మరణించిన సందర్భంలో ఆ పింఛను మొత్తాన్ని మృతుని భార్యకు జీవితకాలం వరకు అందజేస్తారు.
సరైన సమాధానాన్ని గుర్తించండి.
ఎ) ఎ బి) బి, సి
సి) ఎ, సి డి) ఎ, బి, సి

**17. సంక్షేమ రాజ్యం అనే ఆదర్శాన్ని భారత రాజ్యాంగంలోని ఏ అధ్యాయంలో పొందుపరిచారు?**
1) ఉపోద్ఘాతంలో
2) రాజ్య విధానపు ఆదేశిక సూత్రాల్లో
3) ప్రాథమిక హక్కుల్లో
4) ఏడో అధికరణలో

**18. ప్రధానమంత్రి జనధన్ యోజన కార్యక్రమాన్ని దేని కోసం ప్రారంభించారు?**
1) పేదలకు చౌక వడ్డీలకు ఇంటి రుణాలు ఇవ్వడం కోసం
2) వెనుకబడిన ప్రాంతాల్లో మహిళల స్వయం పోషక బృందాలను ప్రోత్సహించడం కోసం
3) దేశంలో ఆర్థిక సంఘటితత్వాన్ని ప్రోత్సహించటం కోసం
4) ఉపాంత వర్గాలకు ఆర్థిక సహాయం అందించటం కోసం

**19. భారత రాజ్యాంగ లక్ష్యాల్లో ఒకటైన ఆర్థిక న్యాయం ఎందులో పొందుపరచడమైంది?**
1) ప్రవేశిక, ప్రాథమిక హక్కులు
2) ప్రవేశిక రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ విధానం ఆదేశిక సూత్రాలు
4) వీటిలో ఏదీకాదు

**20. ప్రభుత్వం 1996లో షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయత్ విస్తరణ చట్టాన్ని చేసింది, కింది వాటిలో దాని లక్ష్యంగా గుర్తింపు పొందనిది ఏది?**
1) స్వపరిపాలనందించడం
2) సంప్రదాయక హక్కులను గుర్తించడం
3) గిరిజన ప్రాంతాల్లో స్వయం ప్రతిపత్తి గల ప్రాంతాలను ఏర్పాటు చేయడం
4) దోపిడి నుంచి గిరిజనులకు విముక్తి కల్పించడం

**21. కింది వాటిలో వేటిని సమ్మిళిత పాలనలో ఆవశ్యక భాగాలుగా పేర్కొంటారు?**
ఎ) బ్యాంకింగ్ వ్యవహారాలు సాగించడానికి, బ్యాంకింగేతర ఆర్థిక కంపెనీలను అనుమతించడం
బి) అన్ని జిల్లాల్లోనూ జిల్లా ప్రణాళిక సంఘాలను ఏర్పాటు చేయడం
సి) ప్రజారోగ్యం మీద ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం
డి) మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టం చేయడం
కింది సంకేతాలను ఉపయోగించి సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ, బి 2) సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**22. పేదవారి జీవన విధానాలను మెరుగుపరచడానికి జాతీయ గ్రామీణ జీవన మిషన్ ఏ విధంగా ప్రయత్నిస్తుంది?**
ఎ) గ్రామీణ ప్రాంతాల్లో నూతన తయారీ పరిశ్రమలను వ్యవసాయ వ్యాపార కేంద్రాలను ఏర్పాటు చేయడం
బి) స్వయం సహాయక బృందాలను పటిష్టం చేసి నైపుణ్య వికాసాన్ని సమకూర్చడం
సి) రైతులకు ఉచితంగా విత్తనాలు, రసాయన ఎరువులు, డీజిల్ పంప్‌సెట్లు, సూక్ష్మ వ్యవసాయ పరికరాలు సరఫరా చేయడం
కింది సూచనలను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.
1) ఎ, బి 2) బి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**23. భారతదేశంలో గ్రామీణ పేదరికాన్ని తగ్గించటంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఏజెన్సీలు ఎలా తోడ్పడతాయి?**
ఎ) దేశంలోని కొన్ని నిర్ణీత వెనుకబడ్డ ప్రాంతాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఏజెన్సీ (డీఆర్‌డీఏ)ని పంచాయతీరాజ్ సంస్థలుగా వ్యవహరిస్తారు
బి) డీఆర్‌డీవోలు, దారిద్ర్యానికి, పోషకాహార లోపానికి గల కారణాలను నిర్ణీత ప్రాంతం వారీగా శాస్త్రీయ అధ్యయనం చేసి, సమగ్రమైన పరిష్కార చర్యలను రూపొందిస్తాయి
సి) డీఆర్‌డీవోలు రంగాల మధ్య శాఖాంతర సమన్వయాన్ని సాధించి, దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలు సమర్థంగా అభివృద్ధి చేస్తాయి.
డి) డీఆర్‌డీఏలు దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలకు ఉద్దేశించిన నిధులు సక్రమంగా, సమర్థంగా వినియోగమయ్యేట్లు చూస్తాయి
కింది సంకేతాలను ఉపయోగించి సరైన సమాధానం ఎంపిక చేయండి
1) ఎ, బి, సి 2) సి, డి
3) డి 4) ఎ, బి, సి, డి

**24. ఆమ్‌ఆద్మీ బీమా యోజనకు సంబంధించి కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి?**
ఎ) ఈ పథకం కింద బీమా చేసిన సభ్యుడు గ్రామీణ ప్రాంతంలో భూమి లేని కుటుంబంలో కుటుంబ పెద్దగా లేదా కుటుంబంలో ఆర్జించే వ్యక్తిగా ఉండాలి.
బి) బీమా చేసిన వ్యక్తి 30–65 వయోవర్గంలో ఉండాలి
సి) బీమా చేసిన వ్యక్తి పిల్లల్లో 9–12 తరగతుల మధ్య చదువుకుంటున్న ఇద్దరు పిల్లలకు ఉచిత స్కాలర్‌షిప్ సదుపాయం కూడా ఉంది
పై స్టేట్‌మెంట్లలో సరైనది ఏది?
1) ఎ 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**సమాధానాలు**

| | | | |
| --- | --- | --- | --- |
| 1-1 | 2-2 | 3-1 | 4-4 |
| 5-4 | 6-1 | 7-2 | 8-4 |
| 9-2 | 10-2 | 11-2 | 12-1 |
| 13-3 | 14-3 | 15-1 | 16-3 |
| 17-2 | 18-3 | 19-2 | 20-3 |
| 21-4 | 22-1 | 23-2 | 24-3 |

విన్మయ్ పబ్లికేషన్స్ సౌజన్యంతో